THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Monday, March 8th, 2010

# జైన్ విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం

బెంగళూరు, మార్చి 7 (న్యూస్‌టుడే): జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కనకపుర రోడ్డు జక్కసంద్రలోని జైన్ గ్లోబల్ సంస్థ ఆవరణలో సోమవారం ఉదయం ప్రత్యేక సదస్సును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. భారత రత్న సర్. సి.వి.రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ అనే అంశమై సదస్సు జరుగుతుందన్నారు. డి.ఆర్.డి.ఓ. మాజీ అధ్యక్షుడు పద్మభూషణ వి.కె.అత్రె సదస్సులో కీలక ఉపన్యాసం చేస్తారు. సదస్సు ఉదయం 10.30కు ప్రారంభమవుతుందని జైన్ విశ్వవిద్యాలయం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.